WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

25-1-2025

## ముని్సపల్ ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్

### ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

06

ఖమ్మం నగరపాలక సంస్థ ప్రజల సౌకర్యార్థం మునిసిపల్ సంబంధిత ఫిర్యాదులు చేయడానికి ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను రూపొందించడం జరిగింది. శుక్రవరంనాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గ మునిసిపల్ కమిషనర్ అభిలాష అగస్త్య చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.






04

## పేదలకు ఇందిరమ్మ ఇల్లు కల్పించచడమే ప్రభుత్వ లక్ష్యం

- అధికారులు ప్రజలకు సహకరించాలి
- భగత్ సింగ్ నగర్ వార్డుసభలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్, కాళీమాత ఏరియాలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డుసభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి మాట్లాడాతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభలను ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కల్పించచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.




02

# ఐదేళ్ల మురికి పాలనకు తెర

## నేటితో కౌన్సిల్ పదవీకాలం ఆఖరు

- చివరి వరకు కుర్చీ కోసమే పోరాటం
- అడుగడుగున అవినీతి ఆరోపణలు
- ఆదాయవనరుల పెంపు కంటే అవార్డుల కోసం పాకులాట
- పాత పనులు పైపై మెరుగులకు కోట్ల రూపాయల ఖర్చు
- 40 ఏళ్ల చరిత్రలో ఇలాంటి కౌన్సిల్ ఫస్ట్



ఇల్లందు, మహా

ఇల్లందు మున్సిపల్ మురికి పాలకవర్గం నేటితో ముగిసిపోతుండడంతో ప్రజల్లో తెలియని ఉత్సాహం ఆనందం కనిపిస్తుంది. ఐదేళ్లు అధికారపక్షంలో ఉన్న అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. స్వపక్షంలోనే విపక్ష కౌన్సిలర్లతో ఐదేళ్లపాటు పోరాటం కొనసాగిస్తూ కుర్చీ కోసం చివరి వరకు కుమ్ములాడుకున్నారు. ఐదేళ్లలో ఈ పాలకులు మూడుటూర్లు ఆరు సూట్ కేసుల కోసమే పాలన సమయాన్ని వెచ్చించారని ప్రజలు విసడించు కుంటున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ పాలకవర్గంగా ఎన్నికైన ప్రస్తుత పాలకవర్గం గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారటంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంది.



03

## అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

### గ్రామసభలో గందరగోళం

అశ్వారావుపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన గ్రామసభలో గందరగోళం చోటు చేసుకుంది. గ్రామసభ ప్రారంభానికి ముందు నుంచే అనూహ్య పరిణామాలు చోటుచేసుకోవడం కలకలం రేపింది. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సమావేశానికి హాజరైనా, పంచాయతీ కార్యదర్శి మినహా మరెవ్వరూ హాజరుకాకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

FOLLOW: @ANNTELUGU
25-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



మున్సిపల్ కార్యాలయం

## ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం..

టిఆర్ఎస్ పాలల్లో నాలుగేళ్లు, కాంగ్రెస్ పాలనలో ఏడాది అధికారపక్షంగా కొనసాగినప్పటికీ పట్టణ అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే. పాత పనులకు పైపై మెరుగులు దిద్ది ఉపయోగపడని పనులను చేపట్టి కోట్ల రూపాయలు నీటిపాలు చేశారని ఆరోపణ వెలువెత్తుతున్నాయి. నాడు కేంద్ర మంత్రిగా ఉన్న రేణుక చౌదరి 30 లక్షలు వెచ్చించి చెరువు కట్ట సమీపంలో చిల్డ్రన్ పార్క్ నిర్మిస్తే ఆ పార్కు అభివృద్ధి పేరిట దాదాపు కోటి రూపాయలు ఖర్చు చేసిన ఘనత ఈ మున్సిపల్ పాలకవర్గంది. తోపాటు కోటి రూపాయలు వెచ్చించి సిమ్మింగ్ పూల్ సైతం నిర్మించారు. ఇవి మున్సిపల్ ఆదాయాన్ని పెంచే ఆదాయం అన్నారు కాదని తెలిసినప్పటికీ హంగు ఆర్భాటాల కోసం నిధులు దుర్వినియోగం జరిగాయని ఆరోపణలు వెల్లిపోతున్నాయి. ఇక పట్టణంలో పలు వార్డులలో కోట్ల రూపాయలు వెచ్చించి భవన నిర్మాణాలను ప్రారంభించినప్పటికీ అవి నేటికీ నిర్మాణ దశలోనే ఉన్నాయి. మున్సిపల్ ఆదాయ ఓనర్ పెంపు కోసం పలు ప్రాంతాల్లో వీధి వ్యాపారస్తుల కోసం దుకాణాలు నిర్మించినప్పటికీ వాటి వల్ల పెద్దగా ఆదాయం సమకూరుకపోగా కోర్టు వివాదాల్లో నలుగుతున్నాయి. ఎంతకీ హంగు ఆర్భాటలతో ప్రధాన రహదారుల వెంట రంగులు విరజిమ్మి విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేసి అవార్డుల కోసం పాకులాడరే తప్ప 24 వార్డులలో అంతర్గత రహదారుల నిర్మాణం గానీ పూర్తిస్థాయి ప్రజలకు తాగునీటి సదుపాయం గాని వీధిలైట్ల సదుపాయం గాని ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఆమ్ బజార్లో నిర్మించినటువంటి రోడ్డు నిర్మాణం సంవత్సరానికి ధ్వంసం అయింది. దీనిలో జరిగిన నాణ్యత లోపం అవినీతి వెలికితీయటంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం విఫలమైంది. ఐదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాల కంటే వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు, పేరుకోసమే పలు కట్టడాలు నిర్మించి ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయి. మున్సిపల్ ఆదాయ పెంపు పై దృష్టి సారించకపోవడంతో సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించలేక అభాసు పాలయ్యారు.

# ఐదేళ్ల ముురికి పాలనకు తెర

**నేటితో కౌన్సిల్ పదవీకాలం ఆఖరు**

**చివరి వరకు కుర్చీ కోసమే పోరాటం**

**అడుగడుగున అవినీతి ఆరోపణలు**

**పాత పనులు పైపై మెరుగులకు కోట్ల రూపాయల ఖర్చు**

**40 ఏళ్ల చరిత్రలో ఇలాంటి కౌన్సిల్ ఫస్ట్**

**ఇల్లందు జనవరి 25, మహా:** ఇల్లందు మున్సిపల్ మురికి పాలకవర్గం నేటితో ముగిసిపోతుండడంతో ప్రజల్లో తెలియని ఉత్సాహం ఆనందం కనిపిస్తుంది. ఐదేళ్లు అధికారపక్షంలో ఉన్న అభివృద్ధి అంతంత మాత్ర%శీ%గానే ఉంది. స్వపక్షంలోనే విపక్ష కౌన్సిలర్లతో ఐదేళ్లపాటు పోరాటం కొనసాగిస్తూ కుర్చీ కోసం చివరి వరకు కుమ్ములాడుకున్నారు. ఐదేళ్లలో ఈ పాలకులు మూడుటూర్లు ఆరు సూట్ కేసుల కోసమే పాలన సమయాన్ని వెచ్చి%శీ%చారని ప్రజలు విసడించుకుంటున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ పాలకవర్గంగా ఎన్నికైన ప్రస్తుత పాలకవర్గం గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారటంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంది. ప్రభుత్వ మారిన కౌన్సిలర్ల తీరు మారకపోవడంతో చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి చైర్మన్ కుర్చీ కోసం రోడ్డెక్కి చైర్మన్ పై కౌన్సిలర్లు కౌన్సిలర్లు పై చైర్మన్ అవినీతి ఆరోపణలతో పాటు వ్యక్తిగత కుటుంబ ఆరోపణలు చేసుకుంటూ ఈ పాలకులపైనే పట్టణ ప్రజలకు అసహ్యం కలిగే విధంగా వ్యవహరించిన తీరు రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో చోటు చేసుకోలేదు. అధికార పక్షంలో ఉన్న కౌన్సిలర్లు విపక్ష కౌన్సిలర్లుగా మారి అడుగడుగున చైర్మన్ తీరును అడ్డుకుంటూ ఆయనపై అవినీతి అక్రమ ఆరోపణలు చేస్తూ చివరికి అవిశ్వాసం వరకు తీసుకువెళ్లేరు. అయితే అధికార,ఆర్థిక బలంతో అవిశ్వాసా%శీ% నెగ్గి తిరిగి చైర్మన్ తన కుర్చీని కాపాడుకున్నారు. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఇల్లందు మున్సిపాలిటీ పరువుతీశారు. ఎన్ని అవార్డులు వచ్చాయో అంతకంటే అక్రమా అవినీతి ఆరోపణలు సైతం మూట కట్టుకున్నారు.

## 40 ఏళ్లలో ఇలాంటి పాలన చూడలేదు

40 ఏళ్ల ఈ మున్సిపల్ చరిత్రలో ఇలాంటి స్వపక్షంలోని విపక్ష పాలన అవినీతి అక్రమ వ్యక్తిగత దూషణలతో కూడిన కౌన్సిలర్లు చైర్మన్ చూడలేదని రాజకీయ సామాజిక విశ్లేషకులు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లు కుర్చీ కోసమే కోట్ల రూపాయలు ఖర్చు చేసినటువంటి ఘనత ఈ పాలక వర్గానికే దక్కుతుందన్నారు. విందులో వినోదాలు టూర్లు గోవా ట్రిప్పులు తో కాలాన్ని వెల్లదీశారని మండిపడుతున్నారు. వార్డుల అభివృద్ధి కోసం కౌన్సిలర్లను ఎన్నుకుంటే ఐదేళ్లు కాసుల కోసం రోడ్లెక్కి కుమ్ము లాడుకున్నారని మండిపడుతున్నారు. మరోసారి వీరికి అవకాశం ఇస్తే వార్డుతోపాటు వార్డు ప్రజలందరినీ తాకట్టు పెడతారని మండిపడుతున్నారు చైర్మన్ కుర్చీ కోసం ఓ ధనవంతుడు కౌన్సిలర్లను సంతలో సరుకులను కొనుగోలు చేసినట్టుగా డబ్బు సంచులను నెరవేసి విలాసవంతమైన ప్రాంతాల తీసుకువెళ్లి ప్రజా ప్రతినిధుల వ్యవస్థకు మచ్చ తీసుకొచ్చారు. ఈ ఐదేళ్ల పోరాటంలో ఒక్కో కౌన్సిలర్ 15 నుండి పాతిక లక్షలకు పైగా మూట పట్టుకున్నారని విమర్శలు ఎలాంటి వ్యక్తిగత ఆదాయం లేని కౌన్సిలర్లు నేడు భవనాలు ఖరీదైన కార్లు వ్యాపారాలు చేసుకుంటున్నారు అంటే కేవలం చైర్మన్ గూర్చి కోసం జరిగిన పోరాటంలో జరిగిన లబ్దినేనని విమర్శలు ఉన్నాయి. ఇలాంటి నాయకులను ఎన్నుకుంది ప్రాంతాల అభివృద్ధి కంటే వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాల కోసమే ఈ ఐదేళ్లు పోరాటం చేశారని మరోసారి ఇలాంటి కౌన్సిల్ గానీ ,కౌన్సిలర్లను గాని ఎన్నుకుంటే ఇల్లందు పట్టణమే కనుమరుగవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.


నాటి అసమ్మతి కౌన్సిలర్లు సమావేశం (ఫైల్ ఫోటో)

## కమీషనర్ల మార్పుల్లోనూ రికార్డులే...

ఐదేళ్లలో మీరు చేసిన అవినీతి పనులకు అనుకూలంగా లేని అనేకమంది కమిషనర్లను మార్పులు చేర్పులు చేసిన ఘనత ఈ పాలకవర్గారికి దక్కింది. రోజులు నెలల వివిధలోని కౌన్సిలర్లను మార్చిన చరిత్ర ఈ పాలక వర్గానిది.


కుమ్ములాట దృశ్యం (ఫైల్ ఫోటో)




# 82 కేజీల గంజాయి పట్టివేత

**భద్రాచలం, మహా:** ఒరిస్సా నుంచి కేరళకు అక్రమ రవాణ అవుతున్న గంజాయి.ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్, పోలీసులు, ఎస్ఓటీ అనేక రకాల విభాగాలు గంజాయిని అక్రమ రవాణను అడ్డుకుంటున్నారు. ఐనా గంజాయి అక్రమార్కులు శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా గంజాయిని అక్రమ రవాణకు శ్రీకారం చుడుతూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడు తున్నారు. ఒరిస్సా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఒరిస్సా మల్కాన్‌గిరి జిల్లా నుంచి కేరళకు అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ టీం భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పట్టుకున్నారు. కారులో చూస్తే మాత్రం ఎక్కడ గంజాయి కనిపించదు. కాని కారు బ్యాక్ సీట్ల వెనుక ప్రత్యేకమైన అరను తయారు చేసి అందులో పాస్టిక్ కవర్లో ప్యాక్ చేసిన తీసుక వెలుతున్నారు. ఈ విషయాన్ని పనిగట్టిన ఎన్ ఫోర్స్ టీమ్ సీఐ సుంకరీ రమేష్ టీం పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గంజాయి ప్యాకెట్లను బయటకు తీశారు. వాటిని తూకం వేయగా 82 కేజీలుగా ఉంది. కారుతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తీసుక వెలుతున్న కొట్టపంజు బ కోర్దీన్, అబ్ధల్ నిజాద్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కేసును భద్రాచలం ఎక్సైజ్ పోలీస్‌లకు అప్పగించారు. పట్టుకున్న కారు, రెండు సెల్ ఫోన్లు, గంజాయి మార్కెట్ విలువ రూ.కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో హెడ్‌కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, హరిష్, విజయ్‌లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ విబి. కమలాసన్‌రెడ్డి, ఖమ్మం అసిస్టేంట్ కమిషనర్ గణేష్ అభినందించారు.

## చెత్త ఊడ్చేసిన ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట, జనవరి 24, మహా:** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం ప్రదర్శించకుండా సంబంధిత అధికారులు నిత్యం పరిశుభ్రత కాపాడేలా చూడాలి అని సూచించారు. కార్యక్రమంలో బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, పర్యావరణహితం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.





## ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**కొత్తగూడెం, మహా:** చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఎస్సైలు రవి, జుబేదా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



**మణుగూరు, మహా:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక డివి ఫంక్షన్ హాల్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక డిఎస్పి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపకుండా చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. మణుగూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకు చర్యలు చేపడుతుమన్నారు. పలు ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం..



**అశ్వారావుపేట, జనవరి 24, మహా:** అశ్వారావుపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన గ్రామసభలో గందరగోళం చోటుచేసుకుంది. గ్రామసభ ప్రారంభానికి ముందు నుంచే అనూహ్య పరిణామాలు చోటుచేసుకోవడం కలకలం రేపింది. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సమావేశానికి హాజరైనా, పంచాయతీ కార్యదర్శి మినహా మరెవ్వరూ హాజరుకాకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. బాధ్యతారాహిత్యానికి పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సూచించారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను మరచి ఇలాగే వ్యవహరిస్తే ఉపేక్షించం, అని ఆయన హెచ్చరించారు. ఆగ్రహంతో ఆయన వెనుతిరిగి వెళ్ళిపోయారు. ఎమ్మెల్యే వెళ్లిపోయిన తర్వాత వచ్చిన అధికారులు గ్రామసభను ప్రారంభించారు. లబ్ధిదారుల జాబితాను చదవగా, తమ పేర్లు లేవని గ్రహించిన పేదలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతోంది. జిరాక్స్ షాపుల వారికి లబ్ధి చేకూరడానికి తప్ప తమకు ఎలాంటి ప్రయోజనం లేదు, అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో పాల్గొన్న ఓ అంధుడు తనకు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి అందలేదని ప్రశ్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అతనిని పక్కకు తీసుకువెళ్లడంతో గ్రామస్థుల ఆగ్రహం మరింత పెరిగింది. తమకు న్యాయం జరిగే వరకూ ఆందోళన ఆగదు, అంటూ వారు అధికారులను హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. గ్రామసభలో పేదలకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల నమ్మకాన్ని నాశనం చేస్తోందని గ్రామస్థులు ఆరోపించారు. సభలో చెలరేగిన గందరగోళం స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది.

## రోడ్డు భద్రతా మాసోత్సవాలలో ట్రాక్టర్ ట్రక్కులకు రేడియం స్టిక్కర్లు



**అశ్వారావుపేట/దమ్మపేట, జనవరి 24, మహా:** దమ్మపేట లో రోడ్డు భద్రతా మా సోత్స వాల సందర్భంగా పోలీ సులు ప్రత్యేక కార్యక్రమం చేప ట్టారు. ట్రాక్టర్, ట్రక్కుల వెనకాల రేడియం స్టిక్కర్లు అంటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చని, అందరికి జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. దమ్మపేట పోలీసుల సిబ్బంది పాల్గొని, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ కీ బుద్ధి చెప్పండి



**నేలకొండపల్లి, జనవరి 24 మహా:** అధికారం లోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పాలన పని తీరు కు గ్రామ సభ లే సాక్ష్యం అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పసుమర్తి శ్రీనివాస్ అన్నారు.. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్న శ్రీనివాస్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మొత్తం కూడా ఎక్కడ గ్రామ సభలో ప్రజలు వ్యతిరేకిత ఉన్నపటికీ పట్టించుకోవటం లేదని అన్నారు. అన్నీ పథకాల కోసం కాంగ్రెస్ నాయకుల కనుసన్నులో, అధికారుల పై వత్తిడి తెచ్చి చేసినట్టు ఉందనీ అన్నారు.దరఖాస్తుదారుల ఉసురు కాంగ్రెస్ పార్టీ కీ తగులుతుంది అని ఆవేదన వ్యక్తపరిచారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారు, అన్నీ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ,మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీచేస్తుంది అని నిస్వార్థం గా సేవ చేసే వారికీ పార్టీ నుండీ బి ఫామ్ ఇప్పించి పోటీ లో ఉంచుతామనీ అన్నారు,కాంగ్రెస్ పాలన పై గ్రామ సభ లో వెలివేత్తిన ప్రజగ్రహమే కాంగ్రెస్ పాలన పై రిఫరెండం గా భవిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన పేద, మధ్య తరగతి వారి కీ సపోర్ట్ గా ఆమ్ ఆద్మీ పార్టీ ఉంటుంది అని త్వరలో కాంగ్రెస్ పై పోరాటం కు సిద్ధం గా ఉన్నాము పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పసుమర్తి శ్రీనివాస్ తెలిపారు.




# పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### అధికారులు సహకరించాలి.. భగత్ సింగ్ నగర్ వార్డుసభలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మహా :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్, కాళీమాత ఏరియాలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డుసభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి మాట్లాడాతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభలను ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తామని ఆయన తెలియజేసారు. సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, లిస్టులో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ యాదగిరి గౌడ్ , ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆన్లైన్ నమోదు వేగంగా పూర్తి చేయాలి

**నేలకొండపల్లి, జనవరి 24 మహా:** గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ నమోదు ప్రక్రియ ను వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. గ్రామ సభల లో జాబితాల పై వచ్చిన అభ్యంతరాల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. చాలా వరకు గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో దరఖాస్తులు జాబితాలో ఉన్న వారు పెట్టుకున్నారని, అదే విధంగా కొంత మంది రెండు పర్యాయాలు పెట్టుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జె. మాణిక్య రావు,మండల 'పంచాయతీ అధికారి శివ. ఈజీఎస్ ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్పులు పాల్గొన్నారు..

## దళితులంతా ఒక్కటై ఐక్యత చాటుకోవాలి

**మణుగూరు, మహా:** దళితులంతా ఒక్కటై ఐక్యతగా ఉండి అభివృద్ధి ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గుట్ట మల్లారం గ్రామపంచాయితీ పరిధిలో గల రైతు వేదిక ఎదురుగా గల స్థలంలో ఎస్సీ భవన్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులాలు ఐకమత్యం తో ఉండి అభివృద్ధి చెందాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో కల్పించిన రిజర్వేషన్ హక్కులతో నేడు మీ ముందు శాసనసభ్యులుగా మాట్లాడటం జరుగుతుందని అన్నారు. అలాగే భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించరని, ఎస్సీ భవన్ నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సింగరేణి సంస్థ ఈ ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల శ్రేయస్సుకు ప్రత్యేక నిధులు



కేటాయించడం అభినందనీయం అన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సింగరేణి విస్తరణకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సింగరేణి అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వీస్ సొసైటీ సేవలు వ్యాప్తి చెందేలా కృషి

**నేలకొండపల్లి, జనవరి 24 మహా:** భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సేవలు జిల్లా అంతటా వ్యాప్తి చెందేలా కృషి చేస్తానని సొసైటీ చైర్మన్ ఏటుకూరి వెంకటరామరావు అన్నారు. మండల కేంద్రంలోని వాసవి భవన్ లో శుక్రవారం నూతన పాలకవర్గం ప్రమాణాస్వీకారం చేశారు. అధ్యక్షుడు గా ఏటుకూరి వెంకటరామారావు, ఉపాధ్యాక్షుడు గా తెల్లగొర్ల లింగస్వామి, కార్యదర్శి గా జీ.వీ.గుప్తా. కోశాధికారి గా దండా రవీంద్రబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సొసైటీ సేవలు మారుమూల గ్రామాలలో కూడ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**249 కోట్లతో వరద డ్రైయిన్ పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి కావాలి**

- 8 కోట్లతో స్లాటర్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపుతాం
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం,మహా:** ఖమ్మం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని, ఇది వైద్య కళాశాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో అక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం, ఇంటి నిర్మాణం చేసి అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రైయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని, వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌళిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు..




ఖమ్మం నగరం పరిధిలో ఉన్న మున్సిపల్ పార్కులను శుభ్రం చేస్తూ, సాయంత్రం ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలను మంజూరు చేస్తున్నామని, ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని అన్నారు.

రఘునాథపాలెం మండలంలోని రైతులకు ఖమ్మం నగరంలో అవసరమైన వసతులు కల్పించాలని, రైతుబజార్ లో సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు తాజా కూరగాయలు, పండించిన రైతులకు లాభం జరిగేలా చూడాలని, రైతులు ఆయిల్ పామ్ వేయాలని, మండలంలోని 30 చెరువులు ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.

## నృత్యాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత

**మధిర రూరల్, జనవరి 24, మహా:** సాంప్రదాయ కళ లను కాపాడుకోవడం అందరి బాధ్యతలని ఎంఈఓ వై ప్రభాకర్. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి అన్నారు. మధిర పట్టణంలో నృత్య కళాకారుడు, శిక్షకుడు కళ్యాణపు నాగరాజ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాన్స్ శిక్షణ అకాడమీ ని భారత్ విద్యా సంస్థలు అధినేత శీలం వెంకటరెడ్డి సీతారామఖ్య ప్రముఖులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. పవర్ యూత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నూతనంగా కూచిపూడి, భరతనాట్యం, జానపదం, ప్రాశ్చాత్య నృత్యాలు నేర్పేందుకు అకాడమీ ఏర్పాటు చేయడం పట్ల నాగరాజును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**వైరా, జనవరి 24, మహా:** రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మధిర పట్టణంలోని శ్రీనిధి కాన్వెంట్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి సాధారణ అలవాట్లు ప్రాణాలను రక్షించగలవని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వెనుక కూర్చున్న వారితో పాటు డ్రైవర్ కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచందర్, స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## పొన్నేకల్ మాజీ ఎంపిటిసి మృతి

**కామేపల్లి జనవరి 24 (మహా ):** మండల పరిధిలోని పొన్నేకల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గింజల లక్ష్మారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు ఆయన మృతదేహాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన సేవలు మరువలేని అని గుర్తు చేశారు నిరంతరం ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని శత్రువులు ఎప్పుడు దగ్గరికి చేర్చుకుని తనదైన శైలిలో పార్టీ. సంఖ్యాబలం పెంచుకునేందుకు అహర్నిశలూగా పనిచేశారు తెలిపారుఈ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి నాయకులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి గుజ్జర్లపూడి రాంబాబు దమ్మలపాటి సత్యం రెడబోతు గోపిరెడ్డి మాలోత్ సరిరామ్ నాయక్ మద్దినేని రమేష్ దొడ్డ వేణు పాల్గొన్నారు



## జిల్లా స్థాయి క్రీడ పోటీలలో విజేతగా యస్‌బిఐటి విద్యార్థులు

**ఖమ్మం సిటీ, జనవరి 24, మహా:** ఈ నెల 22, 23 తారీఖులలో భద్రాద్రి కొత్తగూడెం రుద్రంపూర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 లో యస్.బి.ఐ.టి. డిప్లొమా విద్యార్థులు కబడ్డీ లో మొదటి బహుమతి సాధించి చాంపియన్ గా నిలిచారు. లాంగ్ జంప్ లో తృతీయ బహుమతి మరియు షాట్పుట్ లో రెండవ బహుమతి సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డాయస్. శ్రీనివాసరావు, ఏ.ఒ. జహరుద్దీన్, పి.డిలు జగదీష్, వెంకటస్వామి, శివాజి మరియు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.



## నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఖమ్మం సిటీ, జనవరి 24, మహా:** ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని పి వై ఎల్,పి ఓ డబ్ల్యు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నెల 31న జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద నిర్వహించబడే నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సంఘాల రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, జిల్లా కార్యదర్శి మంగతాయి స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధునిక పరికరాలు లేకపోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజలపై భారాన్ని పెంచుతున్నాయని, పరీక్షలు, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కీ బుద్ధి చెప్పండి

**నేలకొండపల్లి, జనవరి 24 మహా:** అధికారం లోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పాలన పని తీరు కు గ్రామ సభ లే సాక్ష్యం అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు పసుమర్తి శ్రీనివాస్ అన్నారు.. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఉన్న శ్రీనివాస్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మొత్తం కూడా ఎక్కడ గ్రామ సభలో ప్రజలు వ్యతిరేకిత ఉన్నపటికీ పట్టించుకోవటం లేదని అన్నారు. అన్నీ పథకాల కోసం కాంగ్రెస్ నాయకుల కనుసన్నుల్లో, అధికారులపై వత్తిడి తెచ్చి చేసినట్టు ఉందనీ అన్నారు. దరఖాస్తుదారుల ఉసురు కాంగ్రెస్ పార్టీ కీ తగులుతుంది అని ఆవేదన వ్యక్తపరిచారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## ఘనంగా వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం, జనవరి 24, మహా:** తెలంగాణ రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రంలో వైభవంగా నిర్వహించబడ్డాయి. హైదరాబాద్ నుండి ఖమ్మం చేరుకున్న ఎంపీకి బీఆర్ఎస్ శ్రేణులు, బంధుమిత్రులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బురహాన్ పురంలో ఉన్న క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా టపాకాయలు, డప్పు చప్పుళ్లతో, గిరిజన మహిళల నృత్యాలతో స్వాగత వేడుకలు మరింత సందడిగా మారాయి. అర్చకుల ఆశీర్వచనాల మధ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడు కలకు రాష్ట్రమంతటా నుండి అభిమానులు భారీ సంఖ్యలో హాజరై తమ శుభాకాంక్షలు తెలియ జేశారు.

---

## చెరువుమాదారంలో సోలార్ మోడల్ విలేజ్



**నేలకొండపల్లి, జనవరి 24 మహా:** నార్తరన్ పవర్ ఇండ్రస్ట్రీస్ పరిధిలో ఉచితంగా సోలార్ ద్వారా విద్యుత్ ను అందించే ఏర్పాట్లు చేసినట్లు సంస్థ సీఈ. కె.తిరమలరావు తెలిపారు. సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం లో శుక్రవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సర్వే ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....నార్తరన్ పరిధిలో 42 పైలట్ గ్రామాలను తొలి విడతలో ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఆ గ్రామాలలో గృహా వినియోగం, వ్యవసాయ సర్వీస్ల కు ఉచితంగా సోలార్ ప్లాంట్లు ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎస్.ఈ. సురేందర్, డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, కూసుమంచి ఏడీఏ కోక్యానాయక్, నేలకొండపల్లి ఏఈ కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి




**పాలేరు, జనవరి 24,మహా:** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ అన్నారు.చెన్ను వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారికుమారులుచెన్ను. రవి,యాదగిరి,వెంకటరమణ శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకి అల్పాహారం కోసం 15 వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా పాఠశాల బాధ్యులు రేల విక్రమ్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కోసం శ్రమించి సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మహ్మద్. హాఫీజుద్దీన్,శివాలయం కమిటీ చైర్మన్ రేల ప్రదీప్ రెడ్డి,గుండా.భూపాల్ రెడ్డి,బెల్లంకొండ.కిరణ్,కలీం,లింగారెడ్డి,బుచ్చిరెడ్డి,కందుల వెంకన్న, ఉపాధ్యాయులు సుజాత, అనిత, నూర్జహాన్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యా రంగ సమస్యలు పరిష్కరిస్తా



**ఖమ్మం సిటి, జనవరి 24, మహా:** రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపిస్తే ఉపాధ్యాయుల , పాఠశాలల సమస్యల నీ పరిష్కరిస్తానని టీ – జేఏసీ (49 సంఘాలు ) బలపరిచిన , పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి అన్నారు . స్థానిక ఖమ్మం నగరంలోనీ బైపాస్ రోడ్డు లో ఏర్పాటు చేసిన , పి ఆర్ టి యు తెలంగాణ ఖమ్మం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు గత ఎమ్మెల్సీ ల నిర్వాకం వల్లే 317 %స్త్ర.శీ% వచ్చిందని , వేతనాల్లో ఆలస్యం జరిగిందన్నారు .గౌ౹౹ఎ రేవంత్ రెడ్డి చొరవ , మా కృషి వల్లే ఈ రోజు స్పౌస్ బదిలీ లు ప్రారంభం అయ్యాయి అని అన్నారు . భాషా పండితులకు , పి ఇ టీ లకు అప్గ్రేడేషన్ జరిగిందన్నారు . సీపీయస్ రద్దు , మోడల్ స్కూల్ , అన్ని గురుకుల ఉపాధ్యాయులకు 010 , హెల్త్కార్డ్ లు , వచ్చే దసరా లోపు కామన్ సర్వీస్ రూల్స్ , ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పే స్కేల్ మరియు హెల్త్కార్డ్స్ ఇంకా ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం ముందు పెట్టి పరిష్కరించేది టిఆర్టియు టీజీ మాత్రమే అని పేర్కొన్నారు . సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి , రాష్ట్ర అర్థిక కార్యదర్శి బాలాజీ , శ్రావణ్ , స్వామి , పోట్ల నాగేశ్వరరావు , దుబాకుల శ్రీనివాసరావు , హరిప్రసాద్ , జిల్లా అధ్యక్షులు కొమ్మినేని అనిల్ , ప్రధాన కార్యదర్శి ముత్తి నేని సురేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె సొందు , వీరేంద్ర , విష్ణు , ఇందిర , పాపాలాల్ , కిషోర్ , చంద్ర శేఖర్ , జావేద్ , సెట్ రామ్ నాయక్ , కృష్ణ , రాథోడ్ తదితరులు పాల్గొన్నారు .

---



# మున్సిపల్ ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్

## ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం సిటి, జనవరి 23, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ సంబంధిత ఫిర్యాదులు చేయడానికి ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను రూపొందించడం జరిగింది. శుక్రవరంనాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గ మున్సిపల్ కమిషనర్ అభిలాష అగస్త్య చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది.క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా మున్సిపల్ ఫిర్యాదులు తక్షణమే సంబంధిత అధికారులకు చేరే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజలు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగించి తమ ఫిర్యాదులను కంప్లైంట్ ఫారమ్ ద్వారా నేరుగా నమోదు చేసుకోవచ్చు. కంప్లైంట్ నమోదు చేసిన వెంటనే దానిని అధికారులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ నూతన విధానం ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. కేవలం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా ఫిర్యాదులను తెలపడం చాలా సులభమని, ప్రజలు ఈ పద్ధతిని విస్తృతంగా వినియోగించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ క్యూఆర్ కోడ్ తో పాటు ౦91 8333833696 నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులను తెలియజేయవచ్చని కమిషనర్ వివరించారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించి తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం పొందాలని పిలుపునిచ్చారు.

ఖమ్మం నగరపాలక సంస్థ
QR CODE

ఏదైనా సమస్యలు లేదా పిర్యాదుల కొరకు పై QR కోడ్ ను స్కాన్ చేసి మీ సమస్యలు లేదా పిర్యాదులను సమర్పించగలరు.
ఇతర సహాయం కొరకు ఈ కింది నెంబర్ ను సంప్రదించగలరు.
+91 8333833696

---

# సురక్షిత ప్రయాణం మన కర్తవ్యం

**ఖమ్మం క్రైమ్, జనవరి 24 , మహా:** ప్రతి ఒక్కరూ రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేలా చూసుకోవడం మన కర్తవ్యం మని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నెహ్రూ యువ కేంద్ర, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ..ఆధునిక ప్రపంచంలో రవాణా, రోడ్డు ప్రతి మనిషికి నిత్యావసరాలుగా మారాయని, ఒక్కొక్కరు ఒక్కో విధంగా రోడ్లను ఉపయోగిస్తున్నారని అన్నారు. ప్రస్తుత రవాణా వ్యవస్థ ప్రయాణ సమయాన్ని తగ్గించినప్పటికీ, ఇది మానవ జీవితానికి ప్రమాదాన్ని కూడా పెంచిందన్నారు. ప్రతి సంవత్సరం, ట్రాఫిక్ ప్రమాదాలు వేలాది మంది ప్రాణాలను బలిగొంటున్నాయని, కోట్లాది మంది ప్రజలను తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయని పెర్కొన్నారు. ప్రతి సంవత్సరం 1,50,000 మందికి పైగా ట్రాఫిక్ ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని నివేదికలు చెపుతున్నాయని అన్నారు. రోడ్డు భద్రతా విధానాలను పాటిస్తే ట్రాఫిక్ ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చని అన్నారు. భారతదేశంలో 72 శాతం ట్రాఫిక్ ప్రమాదాలు అతివేగం కారణంగా సంభవించాయి. రోడ్డుకు రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ వాడడం వంటివి చాలా సాధారణ కారణాలని అన్నారు. కారు ప్రమాదాల బారిన పడిన ప్రతి ముగ్గురిలో ఇద్దరు 18 మరియు 45 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు వున్నారని తెలిపారు.



# మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మహా:** మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై నెలలోపు ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో ఉపయోగించే సిమెంట్, ఐరన్, కాంక్రీట్, మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన సందర్భంలో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రకియ జరుగుతుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, ఆర్.ఐ. వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం సిటి, జనవరి 24, మహా:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్ల లో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. బోనకల్ మండలానికి చెందిన పది మందికి మొత్త%శీ% రూ. 3.50 లక్షల చెక్కులు మంజూరు కాగా.. టెలికాం అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, యాస వెంకటేశ్వరరావు లు శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు పరిక పల్లి శ్రీనివాస రావు, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, కాంపాటి రమేష్, కన్నేటి సురేష్, తుళ్లూరి లక్ష్మీనరసయ్య, కొణిజర్ల తదితరులు పాల్గొన్నారు.



## 500 మీటర్ల జెండా ర్యాలీ

**ఖమ్మం సిటి , జనవరి 24, మహా:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో దేశభక్తి , ఐక్యతా , స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు , ఉపాధ్యాయులు 500 మీటర్ల జెండా ర్యాలీని నిర్వహించారు . జడ్పీ సెంటర్‌లో ప్రారంభమై చర్చి కాంపౌండ్‌లో ముగిసిన ఈ ర్యాలీలో 150 మందికి పైగా విద్యార్థులు , ఉపాధ్యాయులు , సిబ్బంది చురుగ్గా పాల్గొని ర్యాలీ పొడవునా దేశభక్తి , ఐక్యత నినాదాలు చేస్తూ ఉత్సాహంగా త్రివర్ణ పతాకాన్ని పట్టుకున్నారు . ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , డీజీఎం రమణా రెడ్డి, ఏజీఎం రాంకీ , ఆర్ ఐ , క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ రేఖ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరసిం హారావు లు పాల్గొని మాట్లాడారు. నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ ద్వారా ఈ కార్యక్రమం యువ తరాన్ని ఐక్యత , బాధ్యత , దేశభక్తి విలువలతో ప్రేరేపించడానికి ఒక సమిష్టి కృషిని ప్రదర్శించిందని కొనియాడారు. దేశం యొక్క గొప్ప వారసత్వాన్ని జరుపుకో వడంలో, జాతీయ అహంకార భావాన్ని పెంపొందిం చడంలో , రాజ్యాం గంలో పొందుపరిచిన విలువలను గౌరవించాలని , పటిష్టమైన , సమ్మిళిత దేశం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శన



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 24, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఎస్సైలు రవి, జుబేదా బేగం సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు చదువులో ముందుండాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 24 , మహా:** కొత్త గూడెం సఫాయిబస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు పాటలు, చిత్రలేఖనం పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంక్షేమ సభ్యులు, సబ్బతి సుమిత్రాదేవి పాల్గొన్నారు. బాలికలు చదువుకోవడం తప్పని సరి అని అన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు రుబీనా, జగదీష్, పర్వీన్, కేశ, యాకూబ్ పాల్గొన్నారు.

## గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోండి



**కొణిజర్ల, మహా:** బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలి కల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీపై సంతకం చేశారు.

## ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకోండి




ఏన్కూర్, జనవరి 24 , మహా. ద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా చదువుకోవాలని అదనపు కలెక్టర్ పి శ్రీజ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్నారి ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని రానున్న ఎస్ఎస్సి ఎగ్జామ్ లో అత్యధిక జీపీని జిపిఏ ని సాధించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు.

## మిర్చీ పంటను పరిశీలించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం , జనవరి 24, మహా:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన వ్యవసాయ క్షేత్రంలో పండిన మిర్చీ పంటను పరిశీలించారు. గండుగులపల్లి గ్రామంలోని తన పంట భూమిలో పండిన పలు రకాల మిరప రకాలను పరిశీలించి, పంటను నేరుగా ఆకట్టుకున్న మంత్రివర్యులు వ్యవసాయంలో గమనించాల్సిన ముఖ్యాంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి, పంటల పెరుగుదల, నాణ్యతకు సంబంధించిన అంశాలను వివరిస్తూ, రైతులకు వివిధ పద్ధతులపై సూచనలు అందించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి మద్దతు ఇవ్వడంపై ఆయన చేసిన వ్యాఖ్యలు రైతుల సంక్షేమానికి ముఖ్యమైనదిగా నిలిచాయి. ఇందులో, మిరప పంటలు సాగించే రైతులకు ఉన్న అనేక అవగాహనలపై, పంటల నిర్వహణలో సాంకేతికత వినియోగం, ప్రభుత్వం తరఫున అందించే మద్దతు వంటి అంశాలు వివరించబడ్డాయి.

మహా పత్రిక
ANN తెలుగు

## ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు



**ఖమ్మం, జనవరి 24, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వద్ద ఆశీస్సులు అందుకున్నారు. ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ని కలిసారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంపీ రవిచంద్రను అభివాదిస్తూ, ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ఆయనకు శుభాకాంక్షలు తెలపడమే కాకుండా, ఎప్పటికీ విజయవంతమైన పథంలో ముందుకెళ్ళాలని ఆశీస్సులు అందజేశారు.

## బంజారా భవనం నిర్మాణం చేయండి -



**ఇల్లెందు జనవరి24, మహా:** బంజారా భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం బంజారా నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలోని 24వ వార్డులో బంజారా సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ వారికోసం బంజారా భవన్ నిర్మాణానికి అనుమతి ఇచ్చి మొదలు పెటింది తర్వాత కాలంలో ఆ నిర్మాణం అసంపూర్ణంగా సాగిందని ఇప్పుడు పూర్తిగా నిర్మాణ పనులు నిలిచిపోయాయని స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య ఆధ్వర్యంలోనైనా బంజారా భవన్ ను త్వరితగతిన నిర్మాణం చేసి వారి చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయాలి అని బంజారా నాయకులు తెలిపారు.ఏమ్మెల్యే వినతిపత్రం అందించిన ఈ కార్యక్రమంలో సంత సేవాలాల్ ఆలయ కమిటీ చెర్మన్ భూక్యా కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు దారావత్ కృష్ణ నాయక్,బానోత్ రవి నాయక్, లాడియా సునేష్, బానోత్ తులసిరామ్,గుగులోత్ కమల బాయి తదితరులు పాల్గొన్నారు.

## జటంగి వెంకన్న మరణం ఐఎఫ్టియుకు తీరనిలోటు

**ఇల్లెందు జనవరి24, మహా:** జటంగి వెంకన్న(జేకే) మరణం ఐఎఫ్టియు కు తీరనిలోటని ఐఎఫ్టియుజిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి, జె.సీతారామయ్య అన్నారు.శుక్రవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించిన అమరుడు జటంగి వెంకన్న సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు.జటంగి వెంకన్న పోలారంలో గ్రామపంచాయతీ కరోబారుగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ స్థాపనలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.

## "పాలేరు" కు భారీగా నిధుల వరద



**పాలేరు, జనవరి 24, మహా:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి చొరవతో పాలేరు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. విద్యుత్ శాఖలో పలు రకాల సమస్యలకు ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టెందుకు ప్రత్యేక చొరవ చూపించింది. ఇండ్లపై ఉన్న 11కేవీ విద్యుత్ లైన్ల ద్వారా కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. విద్యుత్ శాఖ నుంచి రూ.888.75 కోట్ల నిధులను విడుదల చేసింది. దీంతో ఎన్నో ఏళ్ళ నుంచి ప్రమాదాల బారినపడుతున్న పాలేరు నియోజకవర్గ ప్రజలకు మోక్షం లభించినట్లైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో అనేక ఏళ్ళ నుంచి విద్యుత్ సమస్యలు ఉన్నాయి. గ్రామగ్రామానా అనేక రకాల విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లూజ్ లైన్స్, విరిగిన పోల్స్, కొత్త పోల్స్, దూరప్రాంతాలకు విద్యుత్ సౌకర్యం వంటి పనులకు తీవ్ర ఇబ్బందులు ఉండేవి. అంతే కాకుండా ఇండ్ల పైనా 11కేవీ విద్యుత్ వైర్లతో ప్రజలు అనేక ప్రమాదాలకు గురై మృతి చెందిన దాఖలాలు అనేకంగా ఉన్నాయి. ఈ విషయాన్ని అనేక దఫాలుగా గత ప్రభుత్వం లో మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రజలు, బాధితులు ఫిర్యాదులు చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. కానీ ఏ ఒక్కరు పట్టించుకోలేదు.



# పొంగులేటి దమ్ముంటే రాజీనామా చెయ్

- నీకుధైర్యం ఉంటే రాజీనామా చేసి ఇదే పాలేరులో పోటీకి దిగు.
- ప్రజా నిర్ణయం ఎట్లా ఉంటుందో నీకు అర్థమవుతుంది.
- గ్రామసభల్లో వ్యక్తం అవుతున్నది ప్రజాగ్రహం. కాంగ్రెస్ పతనానికి నిదర్శనం.
- ప్రజా ఆందోళన వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉందని చెప్పటం మీ మూర్ఖత్వం.
- కాంగ్రెస్ పార్టీ దగుర్బాజి సర్వేల వలన ఘర్షణలు చెలరేగుతున్నాయి.
- గ్రామ సభల్లో పోలీసు పహారా ఎందుకు.
- ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.
- గ్రామ సభల ద్వార కాంగ్రెస్ చాతకాని తనం బయట పడింది.
- మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.

**ఖమ్మం, జనవరి 24, మహా:** "పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దమ్ము ఉంటే రాజీనామా చేసి, ఇదే పాలేరులో పోటీ చేయాలి. ప్రజల తీర్పు ఎలా ఉంటుందో ఆయనకు అర్థమవుతుంది," అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, గ్రామ సభలలో వివాదాలు, అధికార పద్ధతులపై ప్రశ్నలు లేవనెత్తారు. శుక్రవారం నాడు ఖమ్మంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. పేద ప్రజల సంక్షేమ పథకాలు అమలులో సమస్యలు ఉన్నాయని, ఈ సంక్షేమ పథకాల కారణంగా పేదలకు న్యాయం అందకపోవడం దురదృష్టకరమని పేర్కొన్న వారు, గ్రామసభలలో జరుగుతున్న సమస్యలను ప్రస్తావించారు, "ప్రజల ఆగ్రహం ఇప్పుడు అధికమైంది. గ్రామ సభలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నప్పటికీ, ప్రజలు వాటి పట్ల అపోహతో ఉన్నారు. సంక్షేమ పథకాల అమలులో తగిన ఫలితాలు లేవు," అని చెప్పారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు పూర్తిగా విఫలమైంది. ఈ దశలో, ఆహారాన్ని ఇచ్చినట్లు, కానీ వినియోగం మాత్రం తీసుకోకుండా ఉండటం ప్రజలపై అశాంతిని తెస్తోంది," అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకం, రేషన్ కార్డుల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చినవి. "ఈ పథకాల ద్వారా ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదు. ఇల్లు, రేషన్ కార్డులు పొందేందుకు అర్హులైన వారిని కూడా పక్కన పెట్టి, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఈ కార్యక్రమాలు అమలు చేయడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు," అని గుండాల (ఆర్ జె సి) కృష్ణ అన్నారు. వారు, "ఇందిరమ్మ కమిటీల ద్వారా, సమీప రైతులకు, పేదలకు, గృహహరితులకు ఇల్లు ఇవ్వాలని చెప్పినా, అవి అందని పరిస్థితి నెలకొంది. దీనికి కారణం ప్రభుత్వ వైఖరి," అని కఠినంగా వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో అనేక ప్రముఖ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు, వీరిలో:మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల (ఆర్ జె సి) కృష్ణ, మాజీ తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఖమ్మం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ %d% కార్పొరేటర్ కర్నాటి కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, ఖమ్మం టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు బాదావత్ బాలాజీ, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, ఉద్యమకారులు పగడాల నరేందర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## అధిక పెట్టుబడులు ఒప్పందాలు పై హర్షనీయం

**పాలేరు, జనవరి 24,మహా:** దావోస్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం సరికొత్త రికార్డులు సృష్టించడం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం తరువాత ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏకంగా 1,78,950 కోట్ల పెట్టుబడులు రావడానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి, తెలంగాణ రైజింగ్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు..సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని అన్నారు..లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు



పెట్టడం పై రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రపంచంలో పోటీ పడాలని ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కొత్త ఇంధన విధానం తీసుకువచ్చారు,దీంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వచ్చాయన్నారు..